# ప్రతిఒక్కరూ మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉండాలి

- **ప్రపంచ ఆరోగ్య దినోత్స వంలో సైక్రియాట్రిస్ట్ వైష్ణవి**




అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సైక్రియాటిస్ట్ వైష్ణవి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 10 : ప్రతిఒక్కరూ మానసిక ఆరోగ్యాన్ని ఇవ్వడం ప్రభుత్వం బాధ్యత అని సైక్రియాట్రిస్ట్ డాక్టర్ వైష్ణవి అన్నారు. మంగళవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి ఆధ్వర్యంలో సూపరింటెండెంట్ జనరల్ దవాఖాన డాక్టర్ రఘు మెడిసిన్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'స్వస్తమన్ స్వస్తతన్' మానసిక శారీరక ఆరోగ్యాన్ని ప్రతిఒక్కరూ కలిగి ఉంటే సమాజమంతా ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. దీని ముఖ్యఉద్దేశం ఈ సంవత్సరం యొక్క థీమ్ ఏమనగా మెంటల్ హెల్త్ ఈజ్ యూనివర్సల్ హ్యూమన్ రైట్ అన్నారు. డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ సబ్‌స్టాన్స్ డ్రగ్ అబ్యూస్‌పై యువతకు అవగాహన కల్పించే బాధ్యత ప్రతిపౌరుడిపై ఉందన్నారు. అలాగే డ్రగ్స్ వాడటంతో వచ్చే అనర్థాలను వివరించారు. దవాఖాన సూపరింటెండెంట్ రఘు మాట్లాడుతూ మానసిక ఆరోగ్యాన్ని ఇవ్వడం ప్రభుత్వం యొక్క బాధ్యత న్నారు. అలాగే Telemanas toll free No 14416 గురించి వివరించారు. కార్యక్రమంలో సీనియర్ రిసిడెంట్ జ్యోతి, సిబ్బంది, ఆఫీసర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి విప్ పరామర్శ



వెల్టూర్‌లో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న విప్

ఉప్పునుంతల, అక్టోబర్ 10 : మండలంలోని వెల్టూర్‌కు చెందిన శ్రీను అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మంగళవారం ఇంటికి వెళ్లి పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా ఫిరట్వాన్‌పల్లికి చెందిన కేశవులు అకాల మరణంతో వారి కుటుంబానికి పార్టీ తరపున రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శివ, నాయకులు మల్లయ్య పాల్గొన్నారు.

## అచ్చంపేటలో..

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 10 : పట్టణంలోని 13వ వార్డు వలపట్లకి చెందిన మహేందర్‌నాథ్ మృతి చెందిన విషయం తెలుసుకొని వెంటనే వారి నివాసంలోని పార్థివదేహానికి ప్రభుత్వ విప్ బాలరాజు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శివ, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్‌జీవో భవనం నిర్మించాలని తీర్మానం

కొల్లాపూర్,అక్టోబర్ 10 : పట్టణంలో టీఎన్‌జీవో ఆఫీసర్స్ యూనియన్ భవనం నిర్మాణానికి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే బీరం గతంలో హామీ ఇచ్చారని, అందుకోసం మరోమారు కలిసి గుర్తు చేసి సాధించుకుందామని మంగళవారం పట్టణంలో టీఎన్జీవోస్ భవనంలో సమావేశం తీర్మానించారు. ఈ సమావేశం డివిజన్ అధ్యక్షుడు వెంకటేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు ఆంశాలపై వారు చర్చించారు. వివిధశాఖల్లో ఉన్న ఉద్యోగుల ప్రాథమిక సభ్యత్వం త్వరితగతిన పూర్తి చేయాలని, సంఘభవనం పురోగతిపై ప్రణాళిక, అంచనాలను పూర్తి చేసి మళ్లీ ఎమ్మెల్యేను కలవాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశానికి టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ యాదవ్, జిల్లా పంచాయతీరాజ్ ఫోరం అధ్యక్షుడు రాజు, కొల్లాపూర్ అధ్యక్షుడు డీకే గణేష్‌బాబు, కోశాధికారి నాగరాజు,యూనిట్ ఈసీ మెంబర్ శ్రీనువాసులు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏకాదశి పారాయణ మహోత్సవం



ఏకాదశి పారాయణంలో పాల్గొన్న భక్తులు

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 10 : పట్టణంలోని ఉట్ల కోనేరు సమీపంలోని వాస నర్సింహులు నివాసంలో మంగళవారం ఏకాదశి పారాయణం ఘనంగా నిర్వహించారని పారాయణ సమితి అధ్యక్షుడు పరమేశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని పారాయణ సమితి కన్వీనర్ విజయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరిన భక్తులందరికీ వారి నివాసంలో ప్రతిఏకాదశి నాడు పారాయణం నిర్వహిస్తామన్నారు. అనంతరం భగవద్గీతలోని 18 అధ్యాయాలు, లక్ష్మి అష్టోత్తరాలు, విష్ణుసహస్రనామాలు, గోవింద నామాలు పఠించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, శ్రీనివాసులు, సురేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తపాలా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- **జిల్లా తపాలాధికారి విక్రమ్**



అమ్రాబాద్, అక్టోబర్ 10 : తపాలాశాఖ అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా తపాలాధికా రి విక్రమ్ మంగళవారం అన్నారు. ప్రపంచ తపాలా దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 13 వరకు తపాలా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంలో తపాలా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ భారతీయ చరిత్రలో తపాలాశాఖకి ప్రత్యేకస్థానం ఉన్నదని రవాణా వ్యవస్థ, కనీస మౌలిక వసతులు అందుబాటులో లేని మారుమూల గ్రామాల్లో కూడా ప్రతిఇంటికీ సందేశాన్ని చేరుస్తుందన్నారు. ప్రజల అవసరాలకనుగుణంగా మారుతున్న కాలంతోపాటు తపాలాశాఖలో అన్ని సేవలు, పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గడప గడపకూ సరికొత్త పథకాలతో కొత్త అధ్యాయం మొదలుపెట్టిందన్నారు. ఇందులో భాగంగా చిన్నమొత్తాల పొదు పు, నెల వారీ ఆదాయస్కీం, ఆడపిల్లలకు సుకన్య సమృద్ధియోజన, తపాలా జీవిత బీమాయోజన, సురక్షాబీమాయోజన, అటల్ పెన్షన్‌యోజన, ఆధార్‌స్వీస్, ఉత్తరాలబట్వాడా, పాన్‌కార్డు సర్వీసు తదితర సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బం ది, ప్రజలు పాల్గొన్నారు.

## బ్యాంకులపై విద్యార్థులకు అవగాహన ఉండాలి

కొల్లాపూర్, అక్టోబర్ 10 : బ్యాంకింగ్ వ్యవస్థ, లావాదేవీలపై విద్యార్థులకు సంపూర్ణ అవగాహన ఉండాలని గాయిత్రీ విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, స్థానిక ఏజీబీవీ బ్యాంక్ మేనేజర్ ఉదయ్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గాయిత్రీ జూనియర్‌కళాశాలలో బ్యాంకింగ్ వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బ్యాంకింగ్ లావాదేవీలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్‌పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ భద్రత, డిజిటల్ సేవలపై ప్రతీవిద్యార్థి జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లలకుసం పూర్ణ టీకాత ప్పనిసరి

**రాష్ట్ర పరిశీలకులు ప్రణీత, రోహిత**

అమ్రాబాద్, అక్టోబర్ 10 : చిన్నపిల్లలకు సంపూర్ణ టీకా తప్పనిసరి అని రాష్ట్ర పరిశీలకురాలు వైద్యులు ప్రణీత, రోహిత అన్నారు. మంగళవారం మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా డివిజన్‌లోని మన్ననూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అమ్రాబాద్ ఆరోగ్య ఉపకేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా మిషన్ ఇంద్రధనస్సులో భాగంగా ప్రతి చిన్నారికి 12 రకాల వ్యాధులు రాకుండా ఉండేందుకు సంపూర్ణ టీకాలను అందించాలని వారు తెలిపారు. అదేవిధంగా మన్ననూర్‌లో ఇంటింటికీ తిరిగి చిన్నారులకు టీకాలు వేశారో లేదా అని వివరాలు తెలుసుకున్నారు. వీటి అమలును, టీకా కరుణ స్థాయిని, ఆరోగ్యకేంద్రాల్లో రికార్డులను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సినేషన్ సెక్షన్‌ను పరిశీలించారు. చిన్నారులకు ఎలాంటి అనారోగ్యాలు రాకుండా సంపూర్ణ టీకా కాపాడుతుందని ఏఎన్‌ఎంలు, ఆశలు తల్లులకు టీకాలపై వివరించాలన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అశోక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మన్ననూర్ ఆరోగ్యకేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకులు

## బతుకమ్మ చీరలు పంపిణీ



కొత్త యాపట్లలో బతుకమ్మ చీరలను అందజేస్తున్న సర్పంచ్

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 10 : మండలంలోని కొత్తయాపట్లలో మంగళవారం బతుకమ్మ చీరలను సర్పంచ్ దేవేందర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగను పురస్కరించుకొని సీఎం కేసీఆర్ గ్రామాల్లో మహిళలకు చీరలను అందిస్తున్నాడని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లయ్య, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

## ఎక్సైజ్‌దాడులు..
### సారా పట్టివేత



సారాతోపాటు ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 10 : మండలంలోని స్థానిక ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం సిబ్బంది ఆధ్వర్యంలో ఎక్సైజ్ దాడులు నిర్వహించారని సీఐ కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం అచ్చంపేట పట్టణ శివారులోని గోపాల్‌నగర్ తండా నుంచి అచ్చంపేటకు తరలిస్తున్న తరుణంలో పట్టణంలోని లింగాల రోడ్డులో దాడులు నిర్వహించారని తెలిపారు. 7.5 లీటర్ల సారా పట్టుకొని మోతీలాల్ అదుపులోకి తీసుకొకి కేసు నమోదు చేశామని, ఒక ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశామని తెలిపారు. సోమవారం రాత్రి కన్యతాండ, శివారుతండాల్లో తనిఖీలు నిర్వహించగా 15 లీటర్ల సారా, 50 కిలోల నల్లబెల్లం, 530 లీటర్ల బెల్లం పానకం పట్టుకొని సీజ్ చేసి శివారు తండాకు చెందిన నిర్మలపై కేసు నమోదు చేశామని తెలిపారు. వీటి విలువ రూ.78,500 వుంటుందని తెలిపారు. దాడుల్లో ఎస్ఐ బాల్‌రాజ్, సతీశ్‌కుమార్, ఎక్సైజ్ సిబ్బంది ప్రకాశ్, ఆంజనేయులు, బాలయ్య, నవీన్ పాల్గొన్నారు.

## పద్మశాలీ వంశవృక్షం ఫొటోల అందజేత

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 10 : 108 గోత్ర నామాలతో పద్మశాలీ వంశవృక్షం లామినేషన్ ఫొటోను ప్రతిఇంటికీ అందజేశారని మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని భక్తమార్కండేయ కమ్యూనిటీ హాల్లో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తమ గోత్రనామాల వివరాలు తెలియని వారికి వంశవృక్షం ద్వారా తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి కోటకిషోర్, కోశాధికారి బోడ రవీందర్, సత్యనారాయణ, సుధాకర్, ఎల్లికంటి కృష్ణయ్య తదితులు పాల్గొన్నారు.